సాక్షి
పల్నాడు
ఆదివారం । 23 । జూన్ । 2024



రైతులకు సన్మానం

వినుకొండ(నూజెండ్ల): ఏరువాక పౌర్ణమి పండుగ ముగింపు సందర్భంగా నూజెండ్ల మండలం ఉప్పలపాడులో ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు కుటుంబాలను సత్కరించారు.



బండ్లమ్మ సేవలో..

పిట్టలవానిపాలెం: చందోలు గ్రామంలో ఉన్న బగళాముఖి అమ్మవారి దేవాలయాన్ని హైకోర్టు ప్రోటోకాల్ రిజిస్ట్రార్ రాఘవస్వామి కుటుంబ సమేతంగా సందర్శించారు.



సామూహిక హారతులు

నగరం: జిల్లేపల్లిలో ఉన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామూహిక హారతులు నిర్వహించారు.

న్యూస్‌రీల్

రేపు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

నరసరావుపేట: కలెక్టరేట్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి లత్కర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కారం వేదిక (మీకోసం) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డీఆర్వో కె.వినాయకం శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరూ విధిగా హాజరుకావాలని కోరారు.

స్టూడెంట్ కిట్లు పంపిణీ



నాదెండ్ల: ప్రభుత్వ పాఠశాలల్లో స్టూడెంట్ కిట్ల పంపిణీ శనివారం కొనసాగింది. గణపవరం అంబేడ్కర్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి ఐదో తరగతి వరకూ చదువుతున్న విద్యార్థులకు, సాతులూరు బీసీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో కిట్లు పంపిణీ చేశారు. గణపవరంలో హెచ్‌ఎం ఆలోకం మారుతిరామ్, మాజీ సర్పంచ్‌లు వలేటి హిమవంతరావు, పెనుమల జాన్‌బాబు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఎస్ రాజేష్, ఉపాధ్యాయులతో కలిసి పంపిణీ చేశారు. సాతులూరులో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ ముసుగు శోభారాణి, నాయకులు బండారుపల్లి సత్యనారాయణ ఉపాధ్యాయులతో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీఆర్‌పీ భవాని, ఉపాధ్యాయులు శ్రీజయపాల్, అరుణ, రజని ఉన్నారు.

కోటప్పకొండ గిరిప్రదక్షిణ



నరసరావుపేట రూరల్: పౌర్ణమిని పురస్కరించుకుని భక్తులు అధిక సంఖ్యలో శనివారం కోటప్పకొండ గిరిప్రదక్షిణ నిర్వహించారు. తెల్లవారుజామున 4 గంటల నుంచే గిరిప్రదక్షిణకు భక్తుల రాక ప్రారంభమైంది. సోపాన మార్గం ప్రారంభంలోని వినాయకుని ఆలయం వద్ద పూజలు నిర్వహించి గిరిప్రదక్షిణను ప్రారంభించారు. ఓం నమఃశివయ అంటూ త్రికోటేశ్వరున్ని ఆరాధిస్తూ ఏడు కిలోమీటర్ల గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. పలువురు భక్తులు త్రికోటేశ్వరుని భక్తి పాటలను గానం చేస్తూ గిరిప్రదక్షిణ చేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు మధ్యాహ్నం సమయంలోనూ గిరిప్రదక్షిణ చేస్తూ కనిపించారు. కోటప్పకొండ గిరిప్రదక్షిణ సేవా సమితి ఆధ్వర్యంలో ఉచితంగా అల్పాహారం, తాగునీరు ఏర్పాటుచేశారు. గిరిప్రదక్షిణ అనంతరం కొండ మీదకు చేరుకుని త్రికోటేశ్వరున్ని దర్శించుకున్నారు.

మూడుకు చేరిన డయేరియా మృతుల సంఖ్య

రెంటచింతల: రెంటచింతలలో కొద్దిరోజులుగా డయేరియా కేసులు పెరుగుతుండటంతోపాటు మృతి చెందిన వారి సంఖ్య మూడుకు చేరడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. రెంటచింతలకు చెందిన ఆతుకూరి లక్ష్మయ్య (63) శనివారం గుంటూరు పట్టణంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పది రోజుల కిందట లక్ష్మయ్య డయేరియాతో బాధపడుతూ స్థానిక ప్రైవేటు వైద్యశాలలో వైద్యసేవలు పొంది ఆరోగ్యం కుదుటపడటంతో ఇంటికి వచ్చాడు. కిడ్నీలు తీవ్రంగా దెబ్బతినడంతో గుంటూరు జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు స్థానిక పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ నర్రా కృష్ణారెడ్డి తెలిపారు. ఇటీవల రెంటచింతలలో డయేరియా వచ్చి ఇద్దరు మృతి చెందారు. స్థానిక వడ్డెర బావి సెంటర్‌కు చెందిన మున్నా నర్సమ్మ శుక్రవారం నుంచి డయేరియాతో బాధపడుతూ రెంటచింతలలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ డ్రైనేజ్ కాల్వలలోని మంచినీటి పైపులలో నుంచి వచ్చే తాగునీరు తాగవద్దని..కాచిచల్లార్చిన నీటిని తాగాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. స్థానిక వడ్డెరబావి సెంటర్లో కొద్దిరోజులపాటు వైద్యశిబిరం ఏర్పాటు చేసి ఆ ప్రాంత ప్రజలకు కలుషిత నీటిని తాగడం వలన డయేరియా వస్తుందని వివరించినట్లు వెల్లడించారు.

నిధులు ఏమయ్యాయ్!

- రూ.72లక్షలకు తేలని లెక్కలు
- మూడేళ్లుగా మంజూరు కాని కొత్త రుణాలు
- విచారణలోనూ అంతుబట్టని విషయాలు
- అచ్చంపేట వెలుగులో మనకబారుతున్న చీకట్లు



పెదపాలెంలో వీవోల నుంచి వివరాలు సేకరిస్తున్న స్త్రీ నిధి బ్యాంకు మేనేజరు సంతోష్

అచ్చంపేట: స్త్రీనిధి బ్యాంకు ద్వారా మహిళల ఆర్థిక ఎదుగుదలకు తోర్పాటునందించే ప్రభుత్వ ఆశయాలకు అవకాశవాదులు తూట్లు పొడిచారు. కంచే చేను మేసిన విధంగా అందులో పనిచేసే సిబ్బందే హస్తలాఘవం ప్రదర్శించారు. విచారణలోనూ వాస్తవాలు వెలుగు చూడకుండా జాగ్రత్తపడ్డారు. కానీ నిజం నిలకడ మీద తెలుస్తుందన్నట్లు ఐదేళ్ల తరువాత ఒక్కొటొక్కటి వెలుగులోకి వస్తున్నాయి. ఇచ్చిన బకాయిలు రికవరీ కాకపోవడంతో నాలుగేళ్లుగా కొత్త రుణాలు పొందలేని దుస్థితిలో అచ్చంపేట మండలంలోని లబ్ధిదారులున్నారు. దీనికి కారకులెవ్వరన్నది తెలుసుకునేందుకు స్త్రీ నిధి బ్యాంకు బ్రాంచి మేనేజరు సంతోష్‌తోపాటు మరో నలుగురు రాష్ట్ర రిసోర్స్‌పర్సన్‌చే ఒక టీమును నియమించారు. వీరంతా శనివారం మండలంలోని పెదపాలెంలో పర్యటించి గ్రామంలోని నాలుగు వీవో(గ్రామ సమైఖ్య)ల నుంచి వివరాలు చేకరించారు. పెదపాలెం గ్రామంలో పెదపాలెం గ్రామ సమైఖ్య, వీరాంజనేయ గ్రామసమైఖ్య, అంబేద్కర్ గ్రామసమైఖ్య, స్నేహ గ్రామసమైఖ్య అనే నాలుగు వీవోలున్నాయి. వీటిలో వీరాంజనేయ గ్రామసమైఖ్యలో స్త్రీనిధి బ్యాంకు బకాయి రూ.8,30,461, పెదపాలెం గ్రామసమైఖ్యలో రూ.2,40,577, అంబేద్కర్ గ్రామసమైఖ్యలో రూ.1,91,000, స్నేహ గ్రామ సమైఖ్యలో రూ.10,35,000 మొత్తం రూ.22,97,038 ఒక్క పెదపాలెంలోనే ఉంది. ఈ మొత్తం 2018లో తీసుకున్న రుణాలలో చెల్లించిన వాయిదాలు పోను ప్రస్తుతం మిగిలి ఉన్న బకాయి. ఒక్క గ్రామంలోనే ఇంత సొమ్ము పెండింగ్ ఉండటంతో నియమించబడిన టీము వారు గ్రూపుల వద్దకు వెళ్లి విచారించారు. తాము ఎప్పుడో చెల్లించామని గ్రూపు సభ్యులు, వసూలు చేసిన మొత్తాన్ని సీసీలకు ఇచ్చామని గ్రామ సమైఖ్య యానిమేటర్స్ చెబుతున్నారు. అప్పుడు చేసిన సీసీలు, ఏపీయం ఇప్పుడు లేరు. గ్రూపు సభ్యులు, యానిమేటర్స్ చెల్లించామని చెబుతున్న డబ్బు మాత్రం జమ కాలేదు. కొంత మొత్తం గ్రూపులలో ఉన్న ఎస్సీ, ఎస్టీలకు చెందిన పీవోపి(పూరెస్ట్ ఆఫ్‌ది పూర్) గ్రూపు సభ్యులకు సున్నా వడ్డీపై రుణాల రూపంలో ఉన్నట్లు విచారణ బృందం చెబుతోంది. అయితే ఈ రుణం సకాలంలో చెల్లిస్తేనే సున్నా వడ్డీ లేకుంటే బ్యాంకు నిబంధనల మేరకు వడ్డీతో సహా చెల్లించాల్సి ఉంటుందంటున్నారు. అది కూడా అయిదేళ్లగా రికవరీ కాలేదు.

2018లో అచ్చంపేట మండలంలోని 48 గ్రామసమైఖ్యలకు రూ.5కోట్లు స్త్రీ నిధి బ్యాంకు ద్వారా రూపాయి వడ్డీపై రుణాలిచ్చారు. వీటిని రికవరీ చేయాల్సిన బాధ్యత స్థానిక వెలుగు ఏపీయం, సీసీ(కమ్యూనిటీ కో ఆర్డినేటర్స్) వీవో(గ్రామ సమైఖ్య యానిమేటర్స్)పై ఉంది. గతేడాది వరకు అంటే గత అయిదేళ్లలో రూ.3కోట్లకు మించి రుణాలు రకవరీ చేయలేకపోయారు. దీంతో స్త్రీనిధి బ్యాంకు నూతన రుణాలు నిలిపివేసింది. దీనివల్ల తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించిన నిజమైన లబ్ధిదారులకు తీరని అన్యాయం జరిగిందన్నది నగ్నసత్యం. దీంతో బకాయిలను వసూలు చేసేందుకు ఉన్నతాధికారులు రంగంలో దిగారు. గత రెండు సంవత్సరాల కాలంలో అష్టకష్టాలు పడి మరో రూ.1.28కోట్లు వసూలు చేయగలిగారు. ఇంకా రూ.72లక్షలు వసూలు చేయాల్సి ఉంది. ఈ మొత్తం ఎక్కడుందనేది అంతుబట్టని ప్రశ్నగా మారింది. లబ్ధిదారులు మేము వీవోలకు చెల్లించామని చెబుతున్నారు. వీవోలు తమ వద్దకు వచ్చిన డబ్బంతా వెలుగు కార్యాలయంలోని సీసీలకు ఇచ్చాము, అందుకు సంబంధించిన రసీదులు కూడా ఉన్నాయని చెబుతున్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన సీసీలు మొత్తం మారిపోయారు. ఎక్కడున్నారో తెలుసుకుని అడిగితే వీవోలు మాకివ్వలేదని చెబుతున్నారు. దీనిపై ఏపీయం మాత్రం రికవరీ చేయగలిగినంతవరకు వసూలు చేశాం, మిగిలినవి వసూలు చేయడం తమవల్ల కావడం లేదని చెబుతున్నారు.

దీంతోని స్వయంగా స్త్రీనిధి బ్యాంకు వారే రంగంలోకి దిగాల్సి వచ్చి విచారణ ప్రారంభించడంతో ఒక్కొటొక్కటికి నిజాలు వెలుగు చూస్తున్నాయి. వీరు పారదర్శకంగా విచారిస్తే బకాయి ఉన్న రూ.72లక్షలు ఎక్కడున్నాయో తేలుతుంది. బాధ్యుల నుంచి వసూలు చేయడానికి అవకాశం కలుగుతుంది. లేకుంటే అచ్చంపేట మండలానికి నూతనంగా స్త్రీనిధి రుణాలు పొందే అవకాశాన్ని కోల్పోవలసి వస్తుంది. అప్పటి ప్రభుత్వం ఏ ఆశయంతో మహిళల ఆర్థిక ఎదుగుదలకు స్త్రీనిధి బ్యాంకును తీసుకువచ్చి రుణాలు ఇచ్చే ప్రక్రియను ప్రవేశపెట్టిందో ఆ ఆశయం ఆవిరై పోవడం ఖాయం.

జాతీయ రహదారుల పూర్తికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

అధికారులతో జిల్లా కలెక్టర్, ఎంపీ లావు సమీక్ష



కలెక్టరేట్ సమీక్షలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి.లత్కర్, ఎంపీ లావు

నరసరావుపేట: పల్నాడు జిల్లాలో నిర్మాణ దశలో ఉన్న ఐదు జాతీయ రహదారులు పూర్తి చేయడానికి అవసరమైన నిధులు కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ శ్రీకేష్ బి లత్కర్ సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని ఎస్‌ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జాతీయ రహదారులు, ఇరిగేషన్ ప్రాజెక్ట్, రైల్వేలైను ఏర్పాటు, జలజీవన్ మిషన్, వీవర్స్ షెడ్ల నిర్మాణంపై పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలుతో కలసి సమీక్షించారు. జిల్లా ప్రధాన కార్యాలయం నుంచి రాష్ట్ర ప్రధాన కార్యాలయం వరకు రోడ్డు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. జిల్లాలో ఎత్తిపోతల పథకాలు ఎన్ని ఉన్నాయి, ఎన్ని పూర్తిస్థాయిలో పనిచేస్తున్నాయి వివరాలు సేకరించారు. అవసరమైన నిధుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అదేవిధంగా జలజీవన్ మిషన్ కార్యక్రమం కింద మంజూరైన 1055 పనులకుగాను ఎన్ని పూర్తయ్యాయి, ఏఏ దశలో ఉన్నాయి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనులు వేగవంతంగా పూర్తిచేయాలని, అవసరమైన నిధుల కోసం ప్రతిపాదనలు త్వరితగతిన సిద్ధం చేయాలన్నారు. గుంటూరు–బీసీ నగర్ రైల్వే పనులు ఎంతవరకు పూర్తయ్యాయి, భూసేకరణ తదితర అంశాలపై వివరాలు సేకరించారు. వీవర్స్ షెడ్స్ ఏర్పాటుపై అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎంపీ లావు మాట్లాడుతూ జిల్లాలో నిర్మాణదశలో ఉన్న ఐదు రహదారులకు సంబంధించి భూసేకరణ, నిధుల లభ్యత అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రానున్న పార్లమెంట్ సమావేశాలలో అవసరమైన వాటిపై చర్చించి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని ఎంపీ తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి కె.వినాయకం, రెవెన్యూ డివిజనల్ అధికారి పి.సరోజని, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రైల్వే శాఖలో పెండింగ్ ప్రాజెక్టులపై దృష్టి

కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని



మాట్లాడుతున్న డాక్టర్ పెమ్మసాని

గుంటూరువెస్ట్: జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రైల్వే ప్రాజెక్టులకు సంబంధించిన పనులను త్వరగా పూర్తి చేయాలని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక రోడ్లు, భవనాలు అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి, జేసీ రాజకుమారి, రైల్వే శాఖ అధికారులతో ఆయన సమీక్షించారు. అనంతరం డాక్టర్ పెమ్మసాని విలేకరులతో మాట్లాడుతూ ఇన్నర్ రింగ్‌రోడ్డు, పెదపలకలూరు, మంగళగిరి, గుంటూరు శంకర్‌విలాస్, నెహ్రూనగర్, సంజీవయ్యనగర్ ప్రాంతాల్లో ఉన్న రైల్వే గేటు వద్ద ఓవర్‌బ్రిడ్జిల నిర్మాణం, శ్యామలానగర్ రైల్వే అండర్‌బ్రిడ్జి నిర్మాణాలకు అనుమతుల వివరాలు తెలుసుకున్నట్లు చెప్పారు. నందివెలుగు రోడ్డులోని రైల్వే ఓవర్‌బ్రిడ్జి పనుల వివరాలపై సమీక్షించారు.

‘పాత’ కొనుగోలుకు పత్రాలే కీలకం



ద్విచక్ర వాహనాలు

- వాహనాల విషయంలో జాగ్రత్తలు అవసరం
- అన్నీ సక్రమంగా ఉన్నాకే నగదు లావాదేవీలు

పట్నంబజారు: ఇటీవల కాలంలో ఆనందపేటలో నివాసం ఉండే ఓ యువకుడు ద్విచక్రవాహనాన్ని వేరే వ్యక్తి వద్ద కొనుగోలు చేశాడు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలీసులు నాకా బందీ నిర్వహించారు. ఆ సమయంలో ద్విచక్ర వాహనానికి సంబంధించిన పత్రాలు అతడి పేరుపై ఉండకపోవడం.. సంబంధిత యజమాని అందుబాటులో లేకపోవడంతో ఆ వాహనాన్ని స్టేషన్‌కు తరలించి పూర్తి వివరాలు సేకరించారు. కొత్త వాహనాల కొనుగోళ్లు పెరుగుతున్నాయి. అదే సందర్భంలో పాత వాహనాల విక్రయాలు కూడా అంతే జరుగుతున్నాయి. ఇతరులకు విక్ర యించినట్లు సేల్ అగ్రిమెంట్ , ఇతర పత్రాలన్నీ సరిగా చూసుకోకుంటే ఆ తర్వాత లేనిపోని చిక్కుల్లో పడాల్సి వస్తుంది. ఇటీవల పోలీసులు ఈ–చలానా విధిస్తుండటంతో కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పాత వాహనాన్ని అమ్మిన సమయంలో చిన్న బాండు పేపర్‌తో అమ్మకం గురించి ఒప్పందాలు చేసుకుని విక్రయిస్తారు. వాహనాన్ని కొన్న వ్యక్తి తన పేరుపై రిజిస్ట్రేషన్ చేసుకోకుండా అలాగే నడిపిస్తే అమ్మిన వ్యక్తికి ఈ–చలానా భారం పడుతుంది. ఈ విషయాన్ని వారు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా వినే పరిస్థితి ఉండదు. కాగితాలను చూస్తేగాని నమ్మరు. అలాంటప్పుడు సేల్ డీడ్ అగ్రిమెంట్ కాగితాలు ఉండడం మంచిది. సరైన అవగాహన లేకపోవడంతో చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. అమ్మిన వారేగాక కొన్న వారు కూడా చిక్కులను ఎదుర్కోవాల్సి వస్తోంది.


జోరుగా మారు బేరాలు

నగరాలు, పట్టణాలతోపాటు ఇటీవల మండల స్థాయిలో కూడా వాహనాల అమ్మకాలు, కొనుగోళ్లు జోరుగా సాగుతున్నాయి.మధ్యవర్తుల ఆధ్వర్యంలో ఇష్టం వచ్చినట్లు క్రయవిక్రయాలు సాగిస్తున్నారు. కొనుగోలు చేసిన వారు వారం, పది రోజుల్లోపు యాజమాన్య హక్కులను మార్చుకుంటే ఎలాంటి ఇబ్బందులు ఉండవని సంబంధిత అధికారులు చెబుతున్నారు. ఆలస్యం చేస్తే అధికారులు జరిమానాలు విధించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

29, 30 ఫారాలే ముఖ్యం

వాహనం కొన్న వెంటనే ఆర్సీ, బీమా, కాలుష్యం, చిరునామా లాంటి ధ్రువీకరణ పత్రాలపై సంతకాలు చేయించుకోవడం చాలా ముఖ్యమని అధికారులు సూచిస్తున్నారు. వాటితోపాటు ఫారం 29 రెండు కాపీలు, ఫారం 30పై విక్రయించిన వారి సంతకాలు తీసుకుంటే యాజమాన్య హక్కుల బదిలీ సులభమవుతుంది. పాతవాహనం అమ్మేశాక యాజమాన్య హక్కులు బదిలీ చేసుకోకపోతే కష్టాలు తప్పవు. కొత్తగా మరో వాహనం కొన్నప్పుడు అదనపు ఇబ్బందులు ఎదురుకావు. ఈ విషయంపై అవగాహన లేకపోవడంతో ఎక్కువ పన్నులు చెల్లిస్తూనే ఉన్నారు. వాహనాన్ని అమ్మిన వెంటనే ఇరువైపులా యాజమాన్య హక్కులను మార్చుకోవాలి.


కొన్న వెంటనే మారు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి



పాత వాహనాలు కొన్న వెంటనే ఆర్సీ, బీమా, కాలుష్యం, చిరునామా లాంటి ధ్రువీకరణ పత్రాలపై సంతకాలు చేయించుకుని పేరు, చిరునామా మార్చుకోవాలి. ఇది చాలా ముఖ్యం. తప్పనిసరిగా కొనుగోలుదారుడు చూసుకోవాలి. లేకపోతే అనేక సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశాలు లేకపోలేదు. వాహనానికి సంబంధించి ఏదైనా ప్రమాదం జరిగినా, ఏదైనా ఘటన జరిగినా వాహనదారుడు కూడా అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుంది. పూర్తిస్థాయిలో నిబంధనలు పాటించాలి.

– ఎన్.గోపాల్, ఇన్‌చార్జి ఆర్టీఓ, గుంటూరు

పత్రాలు లేకుండా వాహనాలు కొనవద్దు..



సెకండ్ హ్యాండ్ వాహనాలు కొనుగోలు చేసేటప్పుడు, సరైన పత్రాలు ఉన్నాయా, లేవా అనేది సరిచూసుకోవాలి. ట్రాఫిక్ చలానాలు లేకుండా ఉండే వాహనాలు కొనుగోలు చేయాలి. సరైన పత్రాలు లేకుండా కేసులు పడతాయి. వాహనం కొనుగోలు చేసిన వెంటనే వారిపేరుపై మార్చుకోవాలి. ఎటువంటి సమస్యలు లేకుండా ప్రతి ఒక్క వాహనదారుడు ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉంటే పోలీసులు కేసులు నమోదు చేయరు.

– బి.కోటేశ్వరరావు, ఈస్ట్ ట్రాఫిక్ సీఐ, గుంటూరు

డయేరియా పరిస్థితులు తలెత్తకుండా చూడండి

- జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి.లత్కర్
- అన్ని విభాగాల అధికారులతో సమీక్ష



కలెక్టరేట్‌లో అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

నరసరావుపేట: అప్పుడే పుట్టిన పిల్లల దగ్గర నుంచి ఐదేళ్ల వారికి సంభవించేటువంటి నీళ్ల విరేచనాలు, వాంతులు లాంటి డయేరియా పరిస్థితులు నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు సమాయత్తం కావాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి.లత్కర్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన ఈనెల 14 నుంచి 30 వరకు ప్రిపరేటరీ పేస్ క్యాంపియన్ పేజ్, వచ్చే జూలై ఒకటి నుంచి ఆగస్టు 30 వరకు నిర్వహించే ఐడీసీఎఫ్ (ఇంటెన్సిఫైడ్ డయేరియాల్ కంట్రోల్ పార్ట్‌నైట్ ప్రోగ్రాం) అమల్లో భాగంగా జిల్లాలోని అన్నీ విభాగాల కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఐదేళ్ల పిల్లలకు వచ్చే డయేరియా నియంత్రణే కాకుండా జనరల్ వ్యాధులు నివారణ అమలు చేసేందుకు వచ్చే రెండున్నర నెలల కాలంలో నీటి కాలుష్యం, పరిశుభ్రత పాటించపోవడం, దోమలు, ఈగలు వలన సంభవించేటువంటి వ్యాధులను నివారించేందుకు ముందస్తు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. పరిసరాల పరిశుభ్రత, నీరు నిలబడకుండా చేయటమే కాకుండా తాగేనీరు కలుషితం కాకుండా నీటి సరఫరా పైప్‌లైన్లు ఎప్పటికప్పుడు మరమ్మతులు చూసుకుంటూ, తాగునీటి వనరులను క్లోరినేషన్ చేసుకుంటూ అన్ని నీటి వనరులను టెస్టింగ్ కోసం శాంపిల్స్ కలెక్ట్ చేయాలని అధికారులను ఆదేశించారు. మురుగునీరు నిల్వ లేకుండా, సీవేజ్ వాటర్ తాగునీటితో కలవకుండా చూడాలని కోరారు. పాఠశాలలు, అంగన్‌వాడీ స్కూల్స్, జూనియర్ కళాశాలలో మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచాలని, తాగునీరు పిల్లలకు మంచిగా అందించాలని, పిల్లలు అందరు చేత హ్యాండ్ వాష్ ప్రాక్టీస్ చేయించాలని, పర్సనల్ హైజిన్ గురించి తెలియజేయాలని ఆదేశించారు. ఏ రోగాలు ప్రబలే సంఘటనలు జరగకుండా ఉండాలని, ఒకవేళ జరిగితే సంబంధిత గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కనుక ఐసీడీఎఫ్ కార్యక్రమాన్ని చక్కగా అమలు చేయాలని అధికారులు అందరికీ ఆదేశించారు. మండలం, డివిజనల్, జిల్లా స్థాయి, పంచాయతీరాజ్, మున్సిపాలిటీ, ఎడ్యుకేషన్, ఆర్‌డబ్ల్యుఎస్, ఐసీడీఎస్ అధికారులను ఉద్దేశించి పలు సూచనలు చేశారు. గార్బేజ్ డిస్పోజబుల్, క్లీన్ డ్రింకింగ్ వాటర్ సప్లై, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు, వాటర్ శాంపిల్ కలెక్షన్, క్లోరినేషన్, డీహైడ్రేషన్, రీహైడ్రేషన్ అంశాలపై వారిని అడిగి తెలుసుకున్నారు. ఇంటెన్సిఫైడ్ డయేరియల్ కంట్రోల్ ప్రోగ్రాం ప్రిపరేటరీ ఫేస్ వివిధ రకాలైన మోటివేషనల్ కార్యక్రమాలు కమ్యూనిటీ లెవెల్, విలేజ్ హెల్త్ క్లినిక్ లెవెల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, జిల్లా స్థాయి హాస్పిటల్స్‌లో నిర్వహించాలని సూచించారు. పిల్లల్లో డయేరియా వ్యాధిని నివారించేందుకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, జింక్ టాబ్లెట్లు తగినన్ని ప్రతి ఇంటిలో ఉండేలా చూడాలని, వాటిపైన అన్ని విభాగాలు భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రవి మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో అమలు చేస్తున్న అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ క్యాంపియన్ 60ఏళ్లు పైబడిన వారికి సోమవారం, గురువారాల్లో ఆరోగ్య కేంద్రాల పరిధిలో టీకాలు వేస్తారని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీరాజ్ ఇంజినీర్లు, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజినీర్లు, ఐసీడీఎస్ అధికారులు, జిల్లా విద్యాధికారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

కిట్లు త్వరగా పంపిణీ చేయండి

తెనాలి అర్బన్: స్టూడెంట్ కిట్స్‌ను త్వరగా పంపిణీ చేయాలని గుంటూరు డీఈఓ పి.శైలజ ఆదేశించారు. తెనాలి మండలం కొలకలూరు, నందివెలుగు, ఖాజీపేటలోని జెడ్పీ హైస్కూల్స్‌ను శనివారం ఆమె పరిశీలించారు. కిట్స్ పంపిణీపై ఆరా తీశారు. అలాగే మధ్యాహ్న భోజన పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని సూచించారు. ఆమె వెంట ఎంఈవో ఎం.లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు ఉన్నారు.

రైల్వే గేటు తాత్కాలికంగా మూసివేత

తాడేపల్లి రూరల్: మంగళగిరి నగరపాలక సంస్థ పరిధిలోని ఇప్పటం – మంగళగిరి మధ్య లెవల్ క్రాసింగ్ గేట్‌ను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు రైల్వే అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 24 నుంచి 27వ తేదీ వరకు పెదవడ్లపూడి–కృష్ణాకెనాల్ జంక్షన్ మధ్య మూడో రైల్వే బెడ్ ఏర్పాటు చేయనున్నామని పేర్కొన్నారు. ఈ రెండు జంక్షన్‌ల మధ్య ఉన్న ఇప్పటం–మంగళగిరి మధ్య లెవల్ క్రాస్ గేటును తాత్కాలికంగా నిలిపివేస్తున్నామని వివరించారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు క్రాసింగ్ గేట్ మూసివేస్తామని చెప్పారు.

విద్యార్థుల సంఖ్య, ఉత్తీర్ణత శాతం పెంచండి

టీచర్ల ఆత్మీయ సమ్మేళనంలో ఎంపీ లావు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ లావు

నరసరావుపేట: ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ డిమాండ్లు అడిగే ముందు ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్య, ఉత్తీర్ణత శాతం ఏ మేరకు పెంచుతారో ప్రభుత్వానికి చెబితే బాగుంటుందని ఎంపీల లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. శుక్రవారం రాత్రి పట్టణంలోని ఏ–1 కన్వెన్షన్‌లో ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థకు చెందిన ఆర్.రాజారెడ్డి ప్రభుత్వ, ప్రైవేటు టీచర్స్‌తో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనానికి ఎంపీ లావు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబుతో కలసి హాజరయ్యారు. ఎంపీ లావు మాట్లాడుతూ టీచర్‌లు ప్రభుత్వ స్కూల్స్‌లో మరింత అభివృద్ధి జరిగేలా పాత్ర వహించాలని, విద్యార్థుల శాతం పెంచాలని, వారిలో నైపుణ్యాలు పెంచాలని కోరారు. కూటమిపై నమ్మకంతో ఉపాధ్యాయులు మాకు తోడుగా నిలబడ్డారని, వారు న్యాయబద్ధంగా అడుగుతున్న డిమాండ్లు నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం అండగా నిలబడుతుందని అన్నారు. ప్రజలు జరిగే మంచిని ఖచ్చితంగా గమనిస్తారని, నాయకుని ప్రవర్తనను, వారు చేసే సేవలను పరిగణలోకి తీసుకుంటారని అందుకు ఇటీవల జరిగిన ఎన్నికలే నిదర్శనమని అన్నారు. అందరూ మనవారే అనుకొని కలసి పనిచేయాలని, కొందరే మా వారు అంటూ మిగిలిన వారిని దూరం పెడితే నష్టపోవాల్సి ఉంటుందని అన్నారు. రాజారెడ్డి పార్టీ గెలుపు కోసం చేసిన కృషి మరువలేనిది అన్నారు. రాజకీయం అంటే సేవ చేయటమేనని గట్టిగా నమ్ముతానని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే అరవిందబాబు మాట్లాడారు. టీడీపీ నాయకులు నల్లపాటి రాము, ఏపీపీ దేశిరెడ్డి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాగర్ నీటిమట్టం



విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 504.40 అడుగుల వద్ద ఉంది. సాగర్ జలాశయం నుంచి ఎస్‌ఎల్‌బీసీకి 800 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయ నీటిమట్టం 814.90 అడుగుల వద్ద ఉంది.

క్లుప్తంగా

భక్తిని వ్యక్తం చేసేదే పూజ

బ్రహ్మశ్రీ చాగంటి



నరసరావుపేటఈస్ట్: భక్తిని వ్యక్తం చేసేందుకు వ్యవస్థ ఏర్పాటు చేసిన మార్గం పేరే పూజ అని ప్రవచన కర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు అన్నారు. జమిందార్ ఫంక్షన్ హాల్‌లో పట్టణంలోని పలు సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రవచన కార్యక్రమంలో బ్రహ్మశ్రీ చాగంటి పాల్గొని నిత్య పూజ విధానంపై ప్రసంగించారు. భక్తిని వ్యక్తం చేసేందుకు పలు పూజా విధానాలను భగవంతుడే అందించాడని తెలిపారు. మానవుడికి ఇంద్రియాలను ఇచ్చిన భగవంతుడికి కృతజ్ఞత తెలిపేసేందుకు, ఆరాధించేందుకు పూజ మార్గాన్ని ఎంచుకున్నామన్నారు. పూజలో 64 ఉపచారములు ఉంటాయని తెలిపారు. అందరూ 64 ఉపచారాలు చేయలేరనీ, కనీసం 16 ఉపచారములు చేయాలని వివరించారు. అవి కూడా చేయలేని వారు 5 ఉపచారాలు చేయాలని స్పష్టం చేశారు. చిన్నతనం నుంచి భక్తి కలిగి ఉన్నవారు ధైర్యం, భయం అంశాలను కలిగి వ్యక్తిత్వ వికాసం పొందుతారని తెలిపారు.

యోగా పోటీల్లో ధర్మరాజుకు స్వర్ణపతకం



క్రోసూరు: ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం గుంటూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో క్రోసూరు మండలం అనంతవరం గ్రామానికి చెందిన నక్కా ధర్మరాజుకు స్వర్ణపతకం లభించినట్లు శనివారం తెలిపారు. 60 ఏళ్ల పై విభాగానికి జరిగిన యోగా ప్రదర్శనల్లో ధర్మరాజుకు స్వర్ణపతకంతో పురస్కారం అందచేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులతో పాటు రాయపాటి శ్రీనివాస్, డొక్కా మాణిక్య వరప్రసాద్, తులసి రామచంద్రప్రభు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలి మెడలో చైన్ స్నాచింగ్

మంగళగిరి: పట్టణంలోని రత్నాలచెరువు సమీపంలో చైన్‌స్నాచింగ్ జరిగింది. శనివారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వరలక్ష్మి అనే వృద్ధురాలు ఇంటి ముందు నిలబడి ఉండగా గుర్తుతెలియని యువకుడు అనుమానాస్పందగా తిరుగుతూ అకస్మాత్తుగా వృద్ధురాలిపై దాడిచేశారు. ఆమె మెడలోని సుమారు రూ. 2 లక్షలు విలువ చేసే బంగారు చైన్ లాక్కొని ద్విచక్రవాహనంపై పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మహిళ మెడలో గొలుసు చోరీ

పట్నంబజారు: మహిళ మెడలో నుంచి గొలుసు లాక్కొని పరారైన సంఘటనపై కేసు నమోదైంది. పాతగుంటూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాలాజీనగర్‌కు చెందిన నూతలపాటి రాజ్యలక్ష్మి గుడికి వెళుతున్న సమయంలో కట్టవారివీధిలో ద్విచక్రవాహనంపై వచ్చిన ఓ యువకుడు ఆమె మెడలోని బంగారు గొలుసు లాక్కెళ్లాడు సుమారు 20 గ్రాముల గొలుసు లాక్కొని పరారైనట్లు బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

డయేరియా బాధితులకు మెరుగైన వైద్య సేవలు

- 24 గంటల పాటు వైద్యశిబిరాలు
- డీఅండ్‌ హెచ్‌వో రవి



ఆరోగ్య సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో రవి

దాచేపల్లి: డయేరియా బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని డీఎంహెచ్‌వో బి.రవి అన్నారు. మండలంలోని కేసానుపల్లి గ్రామంలో డయేరియా ప్రబలడంతో శనివారం ఆయన పర్యటించారు. డయేరియా ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి పరిసరాలు పరిశీలించారు. అనంతరం బాధితులను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. తాగునీరు కలుషితమయ్యే అవకాశం ఉన్న మంచినీటి బోరుని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎంహెచ్‌వో మాట్లాడుతూ.. ఆహార పదార్థాల వల్లే డయేరియా (అతిసార) ప్రబలే అవకాశం లేదని, తాగునీటి వల్లే అతిసారా ప్రబలే అవకాశం ఉందన్నారు. కాలనీ వాసులు ఉపయోగించే మంచినీటి బోరు శ్యాంపిల్స్ తీసి ల్యాబ్‌కి పంపించి పరీక్ష చేయిస్తే నెగిటివ్ వచ్చిందని, మరోసారి శ్యాంపిల్స్ తీసి ల్యాబ్‌కి పంపిస్తామని ఆయన చెప్పారు. ఇప్పటి వరకు 11 మంది అతిసారా బారిన పడినట్లుగా గుర్తించామని, పలువురు ప్రైవేట్ హాస్పిటల్స్‌లో చికిత్స పొందుతున్నారని ఆయన వివరించారు. వంగూరి నాగమ్మ, వినుకొండ అవ్వమ్మ ఆరోగ్య పరిస్థితి కాస్త ఇబ్బందిగా ఉందని, మిగతా బాధితులకు ఎటువంటి ఇబ్బందులు లేవని ఆయన తెలిపారు.

24 గంటల పాటు వైద్య సేవలు అందించేలా వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచామని, అతిసార బారినపడితే తక్షణ వైద్యసేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన తెలియజేశారు. అతిసారా ప్రబలకుండా మురికి కాలువల్లో పూడికలు తీయించేలా చర్యలు తీసుకున్నామన్నారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని ఆయన సూచించారు. డీఎంహెచ్‌వో వెంట ఎంపీడీవో



పారిశుద్ధ్య పనులు చేపడుతున్న సిబ్బంది

వెంకట రమణ, ఈవోపీఆర్డీ జోషి బాబు, డాక్టర్లు ఇమ్మడిశెట్టి అమూల్య, మధు, సర్పంచ్ శ్రీపతి ప్రసాద్, ఎంపీటీసీ చెట్టిపాగు ఏసుదాసు, నాయకులు నెల్లూరి రామ కోటయ్య, పంచాయతీ కార్యదర్శి నాగెండ్ల రత్నం, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

మరో ఐదు అతిసార కేసులు

మండలంలోని కేసానుపల్లి గ్రామంలో కొత్తగా ఐదు అతిసార కేసులు శనివారం నమోదయ్యాయి. గ్రామానికి చెందిన పల్లపు శివనాగదుర్గా, తుపాకుల అరవింద్, వినుకొండ యాకోబు, కొమ్ము అనూష, మీసాల మరియమ్మ అతిసార వ్యాధి బారిన పడ్డారు. బాధితులు ప్రభుత్వ, ప్రైవేట్ హస్పిటల్స్‌లో చికిత్స పొందుతున్నారు. ఎస్సీ కాలనీలోని చర్చిలో ప్రత్యేకంగా వైద్యశిబిరం ఏర్పాటు చేసి ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్నారు. డాక్టర్లు అమూల్య, మధు, ఆరోగ్య సిబ్బంది వైద్య సేవలు అందిస్తున్నారు.

మెరుగైన పారిశుద్ధ్యానికి చర్యలు

కేసానుపల్లిలో పారిశుద్ధ్యం మెరుగుదలకు చర్యలు చేపట్టారు. గ్రామంలోని మురికి కాలువల్లో పూడిక తీత పనులు చేపట్టారు. ప్రతివీధిలో బ్లీచింగ్ చల్లారు. మంచినీటి ట్యాంక్‌లను శుభ్రం చేశారు. మురికి కాలువల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టారు. ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేసేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. కొన్నిరోజుల పాటు బోర్లలో నీరు వాడవద్దని అధికారులు ప్రజలకు సూచించారు. సర్పంచ్ శ్రీపతి ప్రసాద్, ఎంపీటీసీ చెట్టిపాగు ఏసుదాసు, నాయకులు నెల్లూరి రామకోటయ్య, పంచాయతీ కార్యదర్శి నాగెండ్ల రత్నం తదితరులు పనులు పర్యవేక్షిస్తున్నారు.

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

ఎస్టీయూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కె. కోటేశ్వరరావు



మాట్లాడుతున్న కోటేశ్వరరావు

చిలకలూరిపేట: ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని ఎస్టీయూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కె. కోటేశ్వరరావు కోరారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట పట్టణంలోని ఎస్టీయూ కార్యాలయంలో సంఘ ఏరియా కార్యదర్శి వి. అక్కయ్య అధ్యక్షతన ఎస్టీయూ ప్రాంతీయ శాఖల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ పదోన్నతులు నిర్వహించాలని, ఉపాధ్యాయ బదిలీలను కౌన్సెలింగ్ ద్వారా పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. సంఘ రాష్ట్ర పూర్వ కార్యదర్శి పోటు శ్రీనివాసరావు మాట్లాడుతూ మెగా డీఎస్సీ నోటిఫికేషన్ కోసం లక్షలాది మంది నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులు ఎదురు చూస్తున్నారని తెలిపారు. వెంటనే ప్రభుత్వం నోటిఫికేషన్ విడదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలో డీఎస్సీకి ఫీజు చెల్లించిన వారిని కూడా పరిగణించి న్యాయం చేయాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన టెట్ ఫలితాలను ప్రకటించాలని కోరారు. డీఏ, పీఆర్‌సీ బకాయిలు వీలైనంత త్వరగా చెల్లించాలన్నారు. ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్ ఏర్పాటు చేయాలన్నారు. విద్యా వ్యవస్థలో బోధనేతర పనుల యాప్‌ల భారం తగ్గించాలన్నారు. ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి విద్యావ్యవస్థలో మార్పులు చేపట్టాలని కోరారు. సమావేశంలో ఎస్టీయూ పట్టణ అధ్యక్షుడు మేకల కోటేశ్వరరావు, కార్యదర్శి వడ్లాన జయప్రకాశ్, మండల అధ్యక్షుడు బొంతా రవి, ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి, యడ్లపాడు మండల అధ్యక్షుడు జి. కోటేశ్వరరావు, కార్యదర్శి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

లాంఫాంలో ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు



గుంటూరు రూరల్: ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం లాంఫాంలో శనివారం ఏరువాక పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ పద్ధతిలో జోడెద్దులను అలంకరించి కట్టి దుక్కి దున్నారు. పుడమి తల్లిని పూజించారు. అరకతో పొలం దున్ని కంది విత్తనాలు నాటారు. ఈ ఏడాది వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విస్తరణ సంచాలకురాలు డాక్టర్ బి.ప్రమీలారాణి, హోమ్‌సైన్స్ డీన్ డాక్టర్ బి. శ్రీలక్ష్మి, అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ ఎస్‌వీవీఎస్ దుర్గాప్రసాద్, డాక్టర్ శ్రీలత, శాస్త్రవేత్తలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విజ్ఞాన్ యూనివర్సిటీ - సీడాక్‌ల మధ్య అవగాహన ఒప్పందం



ఒప్పంద పత్రాలను సుదర్శన్‌కు అందజేస్తున్న నాగభూషణ్, లావు రత్తయ్య

చేబ్రోలు: చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీ - బెంగుళూరులోని సీడాక్ (సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్) ల మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని శనివారం యూనివర్సిటీ వైస్ చాన్సలర్ పి.నాగభూషణ్ తెలిపారు. సీడాక్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ డాక్టర్ ఎస్‌డీ. సుదర్శన్‌తో వర్సిటీ వైస్ చాన్సలర్ పి.నాగభూషణ్ అవగాహన ఒప్పందానికి సంబంధించిన పత్రాలను మార్చుకున్నారు. వైస్ చాన్సలర్ మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం వలన విద్యార్థులకు, అధ్యాపకులకు రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, ప్రోడక్ట్ డెవలప్‌మెంట్, ట్రెనింగ్ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్ రంగాలలో ప్రత్యేక శిక్షణ లభిస్తుందన్నారు. ఇండస్ట్రీ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆవిష్కరణలను ప్రోత్సహించడంతో పాటు విద్యార్థుల భవిష్యత్ కోసం ప్రాక్టికల్‌గా అనుభవాలను కల్పిస్తామన్నారు. సీడాక్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ డాక్టర్ ఎస్‌డీ.సుదర్శన్ మాట్లాడుతూ విద్యార్థులను సరికొత్త టెక్నాలజీల వైపు ప్రోత్సహించడంతో పాటు వారికి ఆయా రంగాలలో తర్ఫీదునివ్వడమే ఈ ఒప్పందం లక్ష్యమన్నారు. కార్యక్రమంలో సీడాక్ సైంటిస్ట్-ఎఫ్ హరిబాబు, చైర్మన్ లావు రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఎలక్ట్రీషియన్ మృతి

మంగళగిరి: పట్టణ పరిధిలోని కాజా ఐజేఎం విల్లాస్‌లో విద్యుత్ షాక్‌కు ఎలక్ట్రీషియన్ మృతి చెందాడు. శనివారం రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నవ్వులూరుకు చెందిన షేక్ జాకిర్ (35) ఏసీ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. ఐజేఎం విల్లాస్‌లో ఏసీ మరమ్మతులు చేసేందుకు వెళ్లాడు. పని చేస్తున్న సమయంలో విద్యుత్‌షాక్‌కు గురై ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని ఎన్నారైకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. జాకిర్‌కు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.

ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్య

- జిల్లాలో 568 మంది విద్యార్థులకు సీట్ల కేటాయింపు
- ఇప్పటికే 465 మంది కార్పొరేట్ స్కూళ్లలో చేరిక

యడ్లపాడు: జిల్లాలో ఐబీ, ఐసీఎస్సీ, సీబీఎస్సీ, స్టేట్ సిలబస్ బోధన చేస్తూ విద్యాశాఖ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రైవేటు, అన్‌ఎయిడెడ్ పాఠశాలలు విధిగా తమ స్కూళ్లలో ఒకటో తరగతి ప్రవేశాలకు 25 శాతం ఉచిత సీట్లను కేటాయించాలి. ఇందులో భాగంగా పల్నాడు జిల్లాలో విద్యాహక్కు చట్టంలోని సెక్షన్ 12(1)(సి) ద్వారా విద్యాశాఖ గతేడాది 259 మంది విద్యార్థులకు ఒకటో తరగతిలో ప్రవేశం కల్పించింది. 2024-25 విద్యా సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా సుమారు 1000 మంది తల్లిదండ్రులు నుంచి ఉచిత విద్యకు దరఖాస్తులు చేసుకున్నారు. వీటిని పరిశీలించి అర్హత కలిగిన వారిని 568 దరఖాస్తుల్ని గుర్తించారు. వాటిలో మొదటి విడతగా 521 మంది విద్యార్థుల్ని ఎంపిక చేశారు. వీరిలో 436 మంది అడ్మిషన్లు పొందారు. అలాగే రెండో విడతగా 47 మందికి ఉచిత సీట్లను కేటాయించగా వీటిలో 26 చేరడం జరిగింది. జిల్లాలో మొత్తం 465 మంది విద్యార్థులు ఉచిత విద్యాహక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోగా మరో 103 మంది ఇంకా చేరాల్సి ఉంది.

రక్తహీనత నియంత్రణకు ప్రభుత్వం చర్యలు

జిల్లా వైద్య ఆరోగ్య బృందం



విద్యార్థులకు పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

శావల్యాపురం: రక్తహీనత నివారణ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని జిల్లా వైద్య ఆరోగ్య బృందం సభ్యులు (టాస్క్‌ఫోర్సు) రావిపాటి వన్నూరు, అదివన్నె నీలకంఠశ్వర రావులు అన్నారు. శనివారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల్లోని విద్యార్థులకు రక్తహీనత (హిమోగ్లోబిన్) వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాతా శిశు మరణాలు నియంత్రణకు రక్తహీనత వైద్య పరీక్షలు ఎంతోగానో దోహద పడతాయన్నారు. చిన్నారులు, కిషోరు బాలికలు, గర్భిణులు, బాలింతలు రక్తహీనత కారణంగా మృత్యువాత పడకుండా ఉండటానికి ప్రభుత్వ ముందు జాగ్రత్త చర్యలు చేపట్టిందన్నారు. రక్తహీనత లోపాలు ఉన్న వారికి ప్రభుత్వ పరంగా మెరుగైన వైద్యసేవలు సకాలంలో అందేలా వైద్య ఆరోగ్య అధికారులు సిబ్బంది బాధ్యత వహించాలన్నారు. రక్తహీనత నమోదు ఆధారంగా అవసరమైన వారికి మందు బిళ్లలు, అత్యవసరమైన వారికి వైద్యులు సూచనలు మేరకు వైద్య సేవలతో పాటు పర్యవేక్షణ చేసి వారి ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా పోషకాహారం అందేలా పర్యవేక్షణ చేస్తారన్నారు. కార్యక్రమంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రావిపూడి రమ్య, సూపర్‌వైజర్లు అలవలపూడి ఏడుకొండలు, ఉమాదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బోడ్డపాటి విజయ లక్ష్మి, ఆరోగ్య కార్యకర్త ఇంకొల్లు నాగలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పీలు పృథ్వీరాణి, శంకర్ సింగ్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు బకాయిలు వెంటనే చెల్లించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఈమని అప్పారావు, సంఘ నాయకులు

లక్ష్మీపురం: ఉపాధి హామీ కూలీలకు బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు డిమాండ్ చేశారు. శనివారం బ్రాడీపేట లోని సంఘం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు జెట్టి బాలరాజు అధ్యక్షతన జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరిగింది. సమావేశంలో అప్పారావు మాట్లాడుతూ ఇంకా వ్యవసాయ పనులు ప్రారంభం కానందువల్ల కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలని కోరారు. గత మూడు నాలుగు వారాలుగా పనిచేసిన కూలీలకు వేతనాలు ఇవ్వలేదని వాటిని వెంటనే చెల్లించాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో రాజధాని ప్రాంతంలో సంవత్సరం పొడుగునా ఉపాధి హామీ పనులు కల్పిస్తామని చెప్పారని తెలిపారు. గత ప్రభుత్వం రాజధాని ప్రాంతంలోని వ్యవసాయ కూలీలకు రాజధాని ప్రాంతంలో ఉపాధి పనులు కల్పించలేదని ఇప్పటికైనా కొత్త ప్రభుత్వం రాజధాని ప్రాంత వ్యవసాయ కూలీలకు ఉపాధి పనులు కల్పించాలన్నారు. పనులు కోసం వలసలు వెళ్లే పరిస్థితిని నివారించాలన్నారు. కౌలు రైతులకు యజమానితో సంబంధం లేకుండా కౌలు కార్డు ఇచ్చే విధంగా చట్ట సవరణ చేయాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రామారావు గతంలో హై లెవెల్ ఛానల్ పూర్తిచేయాలని రైతు సంఘాలు, కౌలు రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు ఆందోళన నిర్వహించాయని రాష్ట్ర ప్రభుత్వం హై లెవెల్ ఛానల్ పూర్తి చేయాలని కోరారు. అలాగే గుంటూరు ఛానల్‌కు నిధులు కేటాయించి పూర్తి చేయాలని కోరారు. వ్యవసాయ పనులు ప్రారంభం అవుతున్నాయి కాబట్టి వ్యవసాయ కూలీలకు కనీస వేతనం అమలు జరిగేటట్లుగా గ్రామాల్లో ప్రభుత్వమే ప్రచారం నిర్వహించాలని కోరారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బి.కోటేశ్వరి, శివయ్య, అరుణ తదితరులు పాల్గొన్నారు.

విజయకీలాద్రిపై వేదభాష్య సభ



వేదభాష్య సభలో పాల్గొన్న దెందుకూరి వెంకటప్ప యజ్ఞ నారాయణ సోమయాజి

తాడేపల్లి రూరల్: మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని సీతానగరం విజయకీలాద్రి దివ్యక్షేత్రంపై శనివారం వేదభాష్యసభను నిర్వహించారు. ఈ సందర్భంగా జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆశ్రమ నిర్వాహకులు పురాణం వెంకటాచార్యులు మాట్లాడుతూ దెందుకూరి వెంకటప్ప యజ్ఞ నారాయణ సోమయాజి అధ్యక్షతన మీమాంస శాస్త్రం, వేదాంగాలలో చర్చ నిర్వహించామని చెప్పారు. సభలో చింతమనేని ఆంజనేయ ఘనాపాఠి, జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వేద, ఆగమ ఉపాధ్యాయులు పాల్గొన్నారని తెలిపారు. కార్యక్రమ సమన్వయకర్త మంగిపూడి వెంకటశాస్త్రి ఘనాపాఠి మాట్లాడుతూ ప్రతి మాసం ఈ వేద భాష్య సభను నిర్వహించనున్నామని, దాని తర్వాత వేద విద్యార్థులకు వేదాలలోని అర్థాన్ని తెలిపేలా ఈ సభ కొనసాగుతుందని అన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

■ స్కూల్ఆఫ్‌నర్సింగ్ : GNM 3 Yrs. గవర్నమెంట్ & మేనేజ్‌మెంట్ సీట్స్ కలవు. అర్హత : ఇంటర్ (సైన్స్ & ఆర్ట్స్ గ్రూప్స్ వాళ్ళకు అవకాశంకలదు). సంప్రదించండి : 92466 75657

DISTANCE EDUCATION

■ ఓపెన్10th,ఇంటర్ & B.A,B.Com, B.Sc, M.A, M.Com, M.Sc, MBA, MCAలకు ఉత్తమ శిక్షణ ఇవ్వబడును. సంప్ర॥ శ్రీ దివ్య ఇనిస్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు. 7396755801

REAL ESTATE

■ GNT,విజవాడ, HYD,మంగళగిరి, కాజా, పెదకాకాని,గోరంట్ల,లాం,GPR, జనచైతన్య, రామకృష్ణ,OKసిటీ, మెగా సిటీ, రాజధాని ప్లాట్స్ పొలాలుఅ/కొ. స్వా॥రి. 8639001165, 9849473838

■ గుంటూరు, గోరంట్ల, రెడ్డిపాలెం, లాం, ఇన్నర్ రింగ్‌రోడ్, అమరావతి, రాజధాని పరిధిలో పొలముల ప్లాట్లు అమ్మదలచిన, కొనదలచిన వారు సంప్రదించగలరు. కె.రాజా. 9169446789

■ గుంటూరుసిటీ,గోరంట్ల, లాం,అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజా, మరెక్కడైనా ప్లాట్స్ అ/కొ. సం॥ జనచైతన్యప్లాట్స్ మా ప్రత్యేకత. 7382396677

■ గుంటూరు బుడంపాడు హైవే Vja రోడ్‌లో100 అపార్ట్‌మెంట్స్ 200 షాపింగ్ కాంప్లెక్స్ ప్రక్కన ప్లాట్లు 156గ॥,146గ॥,గ॥13000/- పవర్‌స్టేషన్ ప్రక్కన 3000గ॥, గ॥50000/-, పొన్నూరు రోడ్ లో గ॥4500/- సం॥9908685888

■ గుంటూరులో కమర్షియల్ మరియు రెసిడెన్షియల్ ఇళ్లు, స్థలాలు, పొలాలు, ప్లాట్లు, అమ్మదలచినా కొనదలచినా సంప్రదించగలరు. 6281494079

■ గుంటూరులో మరియు చుట్టుపక్కల పరిధిలో ఉన్న స్థలములను ఎటువంటి కమిషన్ లేకుండా అమ్మిపెట్టబడును. ఓనర్లు మాత్రమే సంప్ర॥ Magic Pro Properties. Cont: 9490185765

■ ప్రముఖ రియల్‌ఎస్టేట్ మార్కెటింగ్ కంపెనీకి గుంటూరులో మార్కెటింగ్ చేయుటకు అప్రూవ్డ్/ నాన్ అప్రూవ్డ్ వెంచర్ కావలెను. సంప్ర॥ 9030110144

■ గొల్లపూడి, రాయనపాడు, కండికర్ర, పరిసర ప్రాంతాలలో గాని ప్లాట్స్, పొలాలు, స్థలాలు అమ్మదల చినవారు లేక కొనదలచిన వారు సంప్రదించండి. ✆ 81433 74366

■ AP రాజధాని అమరావతి, తుళ్ళూరు, రాజధాని పరిసర ప్రాంతాలలో గాని CRDA ప్లాట్లు అమ్మద లచినవారు లేక కొనదలచిన వారు సంప్రదించండి. ✆ 81433 74366

BUILDING FOR SALE

■ పెదకాకాని జాతీయ రహదారికి దగ్గరలో 10సెంట్లు స్థలం రెండు షెడ్లబిల్డింగ్ అన్ని వసతులతో అమ్మబడును. సంప్ర॥ 9121253512

FLAT FOR SALE

■ గుంటూరు, కొరిటిపాడు సాయిబాబా రోడ్ 4వలైనులో శ్రీ భార్గవ కన్స్ట్రక్షన్స్ నందు 1150 2bhk & 1660 3bhk ఫ్లాట్స్ ఫుల్ ఫినిష్డ్, రెడీ టూ ఆక్యుపై: 7989456509, 9542757575

■ ప్రేమ్ రెసిడెన్సీ 3వలైన్, వెంకట రమణ కాలనీ లో 1320Sft, 3BHK, ఫ్లాట్ అమ్మకం కలదు. 50లక్షలు. 9885388799

■ గుంటూరు విద్యానగర్ 3/10వ లైన్‌లో శ్రీ భార్గవ కన్‌స్ట్రక్షన్స్ నందు 2800చ॥అ॥ల 3bhk ఫ్లాట్స్ ఫుల్ ఫినిష్డ్, రెడీ టూ ఆక్యుపై. 7989456509, 9542757575

■ పర్ణిక నివాస్: ఇన్నర్ రింగ్‌రోడ్డు రైల్వేగేటు దగ్గర అత్యంత నాణ్యతతో గార్డెన్ & వాటర్ ఫౌంటెన్‌తో 2BHK ఫుల్ ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్ 40 లక్షలకే. ఫోన్ 98481 10543, 70936 09070.

HOUSE FOR SALE

■ అమరావతి పట్టణము నందు 200 చ॥గ॥ లలో 2016వ సం॥ ప్లాన్‌తో నిర్మించిన ఇల్లు అమ్మబడును. సంప్ర: 99598 38374

■ ఇళ్ళు స్థలాలు, పొలాలు, ఫ్యాక్టరీలు కొనాలన్న, అమ్మాలన్న సంప్రదించండి. డాక్టర్లకు హాస్పిటల్స్ ఇప్పించగలము. డోర్.నెం. 11-12-117. ఫోన్ 98666 68822

■ గుంటూరు సిటీ గోరంట్ల యాదవుల డొంక సాయి సాధా అపార్ట్‌మెంట్ రోడ్డు 215 చ॥ గ, 2 BHK, 3BHK ఇండిపెండెంట్ హౌస్, గ్రౌండ్, మున్సిపల్ వాటర్, బ్యాంక్‌లోన్. 9849510021

OLD BUILDINGS

■ పాతబిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకులషెడ్‌లు, పగలగొట్టబడును. పాత కలప, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర॥ 9703290782, 9700442419

AGRI LAND FOR SALE

■ అమరావతి - క్రోసూరు రోడ్ మునుగోడు గ్రామం దగ్గర 0.75 సెంట్లు మెట్టభూమి అమ్మబడును. సంప్ర॥ ✆9959838374, 6300633879

PLOT FOR SALE

■ Sai Township Tummalapalem Gunture Carturi Medical College Pakkana 10 Nos Plots for sale. Ph : 90142 95575, 95738 28888

COMMERCIAL TOLET

■ గుంటూరు, NTR బస్టాండ్ వెనుక, కొల్లిశారదా హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ ప్రక్కన 600 చ॥అ(20-30కొలతలు)బొప్పునషాపుర్లుకొత్తరాబాట్యాంకులకు, ఆఫీసులకు/గోదాములకు అద్దెకు/లీజుకుఇవ్వబడును9985884808, 8297025492

SERVICES

BABY CARE CENTRE

■ సంతోష్ బేబీకేర్ సెంటర్ 4నెలల నుండి 4సం॥ వరకు మీ పాప/బాబులను జాగ్రత్తగా చూడబడును. 2వలైను అంకమ్మ నగర్, గుంటూరు. 88862 09090, 0863-2357212

BOREWELLS

■ విజయబోర్‌వెల్స్ 4-1/2, 6-1/2, 7" & 8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. సంప్ర: హరిహరమహల్ ఎదురుగా LVR క్లబ్ ప్రక్కన, GNT. 9866222717, 9848183887

PEST CONTROL

■ చెదపురుగులు, బొద్దింకల నివారణ 5సం॥ గ్యారంటీ AN ISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లాన్సర్ పెస్ట్ కంట్రోల్ పట్నంబజార్, గుంటూరు. 8978872824, 9848131213

WANTED

■ Wanted Qualified Biology, PET & Social Teacher for High School. Cont: Munnangi High School, NGGO's Colony, Guntur ✆8106208304, 8801307071

■ చాణక్య హైస్కూల్, వడ్లమూడి పనిచేయుటకు 8th, 9th & 10th కాంపోజిట్ తెలుగు,NS, కంప్యూటర్స్, 3rd, 4th & 5th మ్యాథ్స్ టీచర్లు కావలెను:9394807498, 9299458359

■ Wanted Urgent Need Maths, Physics, Chemistry, English, Social, Hindi Office Staff for reputed Schools. 9032324936

■ గుంటూరు పెదపలకలూరు రోడ్డు రత్నగిరి కాలనీలో పదిమంది కుటుంబ సభ్యులకు, టిఫిన్, వంట చేయుటకు వంట మనిషి కావలెను. సంప్ర॥ 9247441731

■ ఆయాలు కావలెను. మంచి జీతం ఇవ్వబడును. టైనీటాట్స్ స్కూల్, 4వలైను, బృందావన్‌గార్డెన్స్, కండులరోడ్, వైట్ హౌస్ అపార్ట్‌మెంట్ ప్రక్కన, గుంటూరు. 9949140446, 9494175581

■ ప్రముఖ కాలేజీ నందు తెనాలి & గుంటూరులో పనిచేయుటకు B.Sc నర్సింగ్ మరియు B.Sc MLT పూర్తి చేసిన వారు లేడీ కంప్యూటర్ ఆపరేటర్, PT మాస్టర్స్ కావలెను. 8885999177

■ డ్రైవర్స్ కావలెను.(డే మరియు నైట్ షిఫ్ట్) కారు మరియు బస్సు నడిపిన అనుభవం ఉండవలెను. తగిన లైసెన్స్ ఉండాలి ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. అర్హతను బట్టి PF మరియు ESI సదుపాయం కలదు. పనిచేయుస్థలం గుంటూరు. సంప్రదించగలరు. ఫోన్ : 9248722282

■ క్యాంపస్ ఇన్‌ఛార్జీలు, క్లాసు ఇన్‌ఛార్జీలు, హాస్టల్ ఇన్‌ఛార్జీలు, వార్డెన్స్‌గా పనిచేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. జీతము: 10,000/- నుండి 20,000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజనం, వసతి కల్పించబడును) విద్యార్హతలు: ఇంటర్ ఆపైన వయస్సు: 21+, పనిచేయు స్థలం: మాస్టర్ మైండ్స్, గుంటూరు. ఫోన్ : 9248733369

■ Wanted Marketing Executives Qualification any Degree Salary: 1.5K Exp 2years. Ph: 7569333488

■ తెనాలిలోని ప్రముఖ ట్రాన్స్‌పోర్ట్స్ కం॥లో సూపర్‌వైజర్ (M), MS ఆఫీస్ టైపింగ్ అనుభవం (3సం॥) గల సిస్టమ్ ఆపరేటర్స్ (M) కావలెను. ✆ 9490157852/ 7815829957

■ మెడికల్ షాపులో పనిచేయుటకు కంప్యూటర్ బిల్లింగ్ అనుభవం కలిగిన ఫార్మాసిస్టు & నర్సింగ్ స్టాఫ్ కావలెను. మంచి జీతం. ఆసక్తి కలవారు రామన్నపేట 1/4 ప్రభావతిగారి హాస్పిటల్ నందు సంప్రదించగలరు. 9849230580

■ Experienced Nur, LKG & UKG, I, II Mother Teachers & Hindi, English and Social Teachers(III & V). Sri Vidhya High School, NGGO's Colony. Guntur. 9701022900, 9110319031

■ బొమ్మ లక్ష్మీ శ్రీనివాస సుజుకి షోరూం నందు పని చేయుటకు సేల్స్‌మెన్స్-4, మెకానిక్స్-4, హెల్పర్స్-2, సర్వీస్ అడ్వైజర్-3, కంప్యూటర్ ఆపరేటర్-1 కావలెను. లోకల్‌వారికి ప్రాధాన్యత. 9246498115

■ భారతపేట గుంటూరు రోజు 3 లేదా 6గం॥ క్రైస్తవ విజ్ఞాపన చేయగల స్త్రీ/పు లోకల్ వారు కావలెను. నెలకు 3/7వేలు కానుక కలదు. క్రైస్తవ పెళ్ళి సంబంధాల కొరకు సంప్ర॥ 7989721270

■ ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. టైమింగ్స్ ఉ॥ 10:00 to 5:30. ✆ 9642136243

■ Wanted Receptionist & Degree, Computer, ANM (or) GNM & PRO & Degree & Experience for SIMS Hospital, Kothapet, Guntur ✆7799200404

■ వాచ్‌మెన్ కావలెను. విరించి అపార్ట్‌మెంట్స్, 1/2 రైలుపేట, గుంటూరు సంప్ర॥ ✆9866710038,9642361467

■ గుంటూరులో ప్రముఖ కంపెనీలో Imported High-end కార్స్ నడుపుటకు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి అనుభవం ఉన్న డ్రైవర్స్ కావలెను.అనుభవం బట్టి జీతం✆9866543339

■ మా ఆఫీస్‌లో పనిచేయుటకు టెలికాలర్స్, రిసెప్షనిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్ కావలెను.Females మాత్రమే.జీతం10-15వేలు. 13వలైన్, అరండల్‌పేట,గుంటూరు✆7330711162, 9100472954

■ శ్రీమంతుల ఇళ్ళలో పనిచేయుటకు పెద్దవారిని, పిల్లలను, పేషంట్లను 24/7 చూసుకొనుటకు వర్కర్స్ & ANM, GNM కావలెను. జీ: 15K-18K, భోజనము, రూము ఉచితం ✆ 9154802910, 9154802911,14.

■ APSRTCలో బెటిస్పోర్టింగ్ విధులు నిర్వహించుటకు టికెట్ కండక్టర్లుగా మరియు Ac Bus అటెండర్లుగా పని చేయుటకు స్టాఫ్ కావలెను. సంప్ర॥ 8639833430

■ బార్ & రెస్టారెంట్లో, కంప్యూటర్ ఆపరేటర్స్, లిక్కర్ బాయ్స్, కిచెన్ సూపర్‌వైజర్, వెయిటర్ P/T, F/T పనిచేయుటకు కావలెను✆9573271161, 8143198968

■ PapaRao High School, K.Uppalapadu Prakasam Dt. Wanted Primary (Female) High School Teachers in all Subjects to Teach I-X(E.M). Lady PET Also. Free Boarding & Lodging. Salary Negotiable. Cont. ✆ 70193 26579, 80086 22210.

■ ప్రముఖ కంపెనీలో వర్క్ ఫ్రం హోం వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. జీతం 15-20 వేలు. కాల్/ వాట్సప్ చేయగలరు. సంప్ర. సెల్ : 95026 15217

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్‌లో వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి + భోజనం జీ:18K. ఫోన్ 9640258899/9640468899

■ చిగురు విద్యాలయంలో పిల్లలకు విద్యను బోధించటానికి 1 నుండి 7వ తరగతి వరకు అనుభవం ఉన్న B.Ed టీచర్స్ కావలెను. ఇంటర్వ్యూ తేది: 25-06-24 (మంగళవారం) ఉ॥ 9.30 గం. Address: చిగురు బాలల గ్రామము, కరకట్ట రోడ్డు, వెంకటపాలెం, పెనుమాక మం. N.రత్నకుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్. ✆ 94922 67939

■ లేడీ టెలికాలర్లు, లేడీ హెచ్.ఆర్. మేనేజర్లు, జాబ్ & ఉచిత వసతి కలదు. గుంటూరులో. whatsapp ✆ 89855 97933

■ విజన్ ఆటోమోటివ్స్ అపె ఆటో షోరూము గుంటూరు జిల్లా, గుంటూరు టౌన్ నందు పనిచేయుటకు సేల్స్ మేనేజర్స్-4, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్-20, స్పేరు పార్ట్స్ మేనేజర్-1, సర్వీసు మేనేజర్స్-2, సర్వీసు సూపర్ వైజర్స్-4, మెకానిక్స్-6, రిసెప్షనిస్టు-4, అకౌంటెంట్-2, హెల్పర్స్-6, కంప్యూటర్ ఆపరేటర్స్-4, కావలెను. సంప్ర॥ ✆ 77999 10188, Whatsapp- 93982 01729, email: visionauto.guntur@gmail.com

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే (4లైన్లు)
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
7075167541
7075167663

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వారా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.